www.vishalabharati.com
epaper:vishalabharati.com
బుధవారం, హైదరాబాద్
22 నవంబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక




ఈసి వీడియో గ్రాఫర్ లపై దాడికి దిగిన కాంగ్రెస్ కార్యకర్తలు 2



## పోలింగ్ కేంద్రాల పరిశీలన

కేశంపేట మండలంలోని 43 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల ఇంచార్జి ఏసీపీ చంద్రకుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ 2



## అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి..!

- అవతల పార్టీల మాటలు విని ఆగం కావద్దు
- కారు గుర్తుకే ఓటేద్దాం అభివృద్ధి కి పట్టం కడుదాం
- ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి గాంధీకి అడుగడుగునా అపూర్వ స్వాగతం


3



## ప్రచారంలో దూసుకుపో-తున్న నీలం

- ప్రధాన పార్టీలకు దీటుగా ప్రచారం
- బీఎస్పీ ప్రచారానికి ప్రజలు బ్రహ్మారథం
- ఏనుగుకు పెరుగుతున్న బలం

5









## కమ్మ సామాజికవర్గంలో
# చిచ్చుకు కాంగ్రెస్ యత్నం

- ఓట్ల కోసం చంద్రబాబును వాడుకునేందుకు ప్రయత్నం
- బీఆర్ ఎస్ ను ఓడించేందుకు రేవంత్ నయా స్కెచ్..?
- కాంగ్రెస్ కు టీడీపీ మద్దతు అనుమానమే..?!

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని అన్ని రాజకీయ పార్టీలు తమ శక్తియుక్తులను ఒడ్డుతున్నాయి. అందుకు అనుగుణంగా తమ ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఒక్కో పార్టీ ఒక్కో విధానంతో ముందుకు వెళుతుంది. కానీ దాదాపుగా రెండు దశాబ్దాలుగా తెలంగాణలో అధికారం కోల్పోయి ఆపసోపాలు పడుతున్న కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని, అధికారాన్ని తమ హస్తగతం చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో నానా తంటాలు పడుతుంది. అందుకు ఆపార్టీ రాష్ట్ర నాయకత్వం అవలంభిస్తున్న తీరు, చేస్తున్న ప్రచారం అస్యాస్యస్పదంగా మారుతుంది. అయినా నవ్వి పోతే నాకేంటి సిగ్గు అన్నచందగా వ్యవహరిస్తుందన్న విమర్శలు సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. ఇప్పుడు మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అరెస్ట్ వ్యవహారంలో కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం, వ్యవహరిస్తున్న తీరు, అవలంభిస్తున్న విధానాల పై పలువురు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. కేవలం తెలుగుదేశం పార్టీ ఓట్లు కొల్లగొట్టి అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ నేతలు పడుతున్న పాట్లు, చేస్తున్న గ్లోబెల్స్ ప్రచారం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

**బాబు అరెస్ట్ ను వదలని హస్తం నేతలు..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన పరిణామాలు, రాజకీయ నేపథ్యంలో మాజీమంత్రి చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేశారు. బాబును అర్ధరాత్రి అరెస్ట్ చేసి న్యాయస్థానానికి తీసుకువెళుతున్న క్రమంలో అడుగడుగునా టీడీపీ శ్రేణులు అడ్డుపడ్డాయి. తమ నాయకుడికి అండగా నిలిచాయి. దారిపొడుగునా

..మిగతా | 2 | లో



## సుధీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో
# గెలిపించుకుంటాం

### ఆయా డివిజన్లలో కాలనీ వాసుల ప్రతిజ్ఞ
### మరోసారి ఆశీర్వదించాలని సుధీర్‌రెడ్డి విజ్ఞప్తి

**ఎల్బీనగర్, విశాల భారతి:** ఎల్బీనగర్ఎమ్మెల్యే, బీఆర్ఎస్అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని నియోజకవర్గంలోని ఆయా డివిజన్లలోని కాలనీల వాసులు ప్రతిజ్ఞ చేశారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పలు డివిజన్లలో పర్యటించారు. ముందుగా.. హయత్ నగర్ డివిజన్ లోని సుభద్ర నగర్ కాలనీవాసుల సమావేశానికి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేశారు. సుధీర్‌రెడ్డి హయాంలోనే నియోజకవర్గంలో ఎక్కువ అభివృద్ధి జరిగిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సుధీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం

..మిగతా | 3 | లో

## అనుమతి లేని
## కెమికల్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలి



- సుదర్శన్ నగర్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు
- జీడిమెట్లలో ఇష్టానుసారంగా శ్రీశ్రీ కెమికల్ కంపెనీ ఆగడాలు
- అనుమతులు లేకుండా అడ్డగోలుగా రసాయనాల నిల్వలు.
- చుట్టు పక్కల చిన్న చిన్న పరిశ్రమలను నిర్వీర్యం చేస్తూ అక్రమ దందాలు.

**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** కుత్బుల్లాపూర్ జీడిమెట్ల పారిశ్రామిక వాడ ఫేస్ 1 లో శ్రీశ్రీ కెమికల్ కంపెనీ అగడాలు రోజురోజుకు పెట్రేగిపోతున్నాయి. అడ్డగోలుగా కెమికల్ రాశాయనాలు నిల్వలు చేస్తూ అక్రమ దందాలకు పాల్పడుతున్నారని సుదర్శన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం విలేకరులతో తెలిపిన వివరాల ప్రకారం సుదర్శన్ నగర్ సభ్యులు మాట్లాడుతూ... జీడిమెట్ల పరిశ్రామిక పేస్1 లోనీ శ్రీశ్రీ కెమికల్ కంపెనీ అనుమతులు లేకుండా రాసాయనాల నిల్వలు చేస్తూ

..మిగతా | 4 | లో

# కమ్మ సామాజికవర్గంలో చిచ్చుకు కాంగ్రెస్ యత్నం









**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

తెలంగాణలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని అన్ని రాజకీయ పార్టీలు తమ శక్తియుక్తులను ఒడ్డుతున్నాయి. అందుకు అనుగుణంగా తమ ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఒక్కో పార్టీ ఒక్కో విధానంతో ముందుకు వెళుతుంది. కానీ దాదాపుగా రెండు దశాబ్దాలుగా తెలంగాణలో అధికారం కోల్పోయి ఆపసోపాలు పడుతున్న కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని, అధికారాన్ని తమ హస్తగతం చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో నానా తంటాలు పడుతుంది. అందుకు ఆపార్టీ రాష్ట్ర నాయకత్వం అవలంభిస్తున్న తీరు, చేస్తున్న ప్రచారం అస్యాస్యస్పదంగా మారుతుంది. అయినా నవ్విపోతే నాకేంటి సిగ్గు అన్నచందగా వ్యవహరిస్తుందన్న విమర్శలు సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. ఇప్పుడు మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అరెస్ట్ వ్యవహారంలో కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం, వ్యవహరిస్తున్న తీరు, అవలంభిస్తున్న విధానాల పై పలువురు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. కేవలం తెలుగుదేశం పార్టీ ఓట్లు కొల్లగొట్టి అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ నేతలు పడుతున్న పాట్లు, చేస్తున్న గ్లోబెల్స్ ప్రచారం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

**బాబు అరెస్ట్ ను వదలని హస్తం నేతలు..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన పరిణామాలు, రాజకీయ నేపథ్యంలో మాజీమంత్రి చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేశారు. బాబును అర్ధరాత్రి అరెస్ట్ చేసి న్యాయస్థానానికి తీసుకువెళుతున్న క్రమంలో అడుగడుగునా టీడీపీ శ్రేణులు అడ్డుపడ్డాయి. తమ నాయకుడికి అండగా నిలిచాయి. దారిపొడుగునా జనాలు బారులు తీరారు. చంద్రబాబును అరెస్ట్ చేసి తరలిస్తున్న క్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ ఎస్ అభ్యర్థి ఆరేకపూడి గాంధీ వియ్యంకుడు ముత్తవరపు సురేష్ బాబు పోలీసులను వారించి బాబుకు అండగా నిలిచారు. బాబుతో పాటే మేమూ అంటూ ఎన్ ఎస్ జీ కమాండోలతో పాటే ఆయన ప్రయాణం అయ్యారు. అదే బాబు కాన్వాయ్ లో తాడేపల్లి వరకు దారి పొడుగునా ఎన్ ఎస్ జీ కమాండోలతో పాటే నిల్చుని ప్రయాణం సాగించి అరెస్ట్ ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసులతో ఎన్నో ఇబ్బందులు పడ్డారు. అయినా బాబును వదలలేదు. కోర్టుకు వెళ్లే వరకు తానూ వెంటే ఉన్నారు. అప్పుడు ఒక్క తెలంగాణ కాంగ్రెస్ నాయకుడు కూడా ఇదేంటని అడగలేదు. అరెస్ట్ ను ఖండించలేదు. కానీ బాబు అరెస్ట్ తర్వాత ఆ సానుభూతిని ఈ ఎన్నికల్లో సొమ్ము చేసుకునేందుకు కాంగ్రెస్ నేతలు చేస్తున్న ప్రయత్నాలు అన్నీ ఇన్నీ కావు.

**తెలుగు తమ్ముళ్లపై పనిచేయని కాంగ్రెస్ స్కెచ్**

చంద్రబాబు అరెస్ట్ ను తమ స్వార్ధ ప్రయోజనాలకు వాడుకుని తెలంగాణలో అధికారంలోకి వచ్చేందుకు పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి తెలుగు తమ్ముళ్లను భాగస్వామ్యం చేసేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా టీడీపీ శ్రేణులు వారి మాటలను నమ్మే స్థితిలో లేరనేది వాస్తవం. ముఖ్యంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కొంతమంది టీడీపీ కార్యకర్తలు ఇటీవల కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసిన క్రమంలో టీడీపీ, కాంగ్రెస్ కండువాలతో ర్యాలీలో పాల్గొన్నారు. ఇది మిగతా టీడీపీ శ్రేణులకు ఏమాత్రం నచ్చలేదు. వారిని ఒకింత ఆశ్చర్యానికి గురిచేసింది. కానీ నేటికి కూడా కాంగ్రెస్ పార్టీతో కలిసి నడవాలని టీడీపీ శ్రేణులకు అధిష్టానం నుండి ఎలాంటి హామీ రాలేదని, కాంగ్రెస్ కు సపోర్ట్ చేసేందుకు టీడీపీ శ్రేణులు సిద్ధంగా లేరని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. అయినా కొంతమంది నాయకుల అత్యుత్సాహం వల్ల పార్టీ శ్రేణుల్లో అయోమయానికి కారణం అవుతుందని చెబుతున్నారు. ఇదంతా పీసీసీ చీఫ్ టీడీపీ శ్రేణులను అయోమయానికి గురి చేసేందుకు చేస్తున్న ఎత్తుగడగా వారు అభివర్ణిస్తున్నారు.

**బాబు వెన్నంటి ఉన్న గాంధీ వియ్యంకుడు ముత్తవరపు**

బాబు అరెస్ట్ ను అడ్డుకున్న వారిలో శేరిలింగంపల్లి బీఆర్ ఎస్ అభ్యర్థి ఆరేకపూడి గాంధీ వియ్యంకుడు ముత్తవరపు సురేష్ బాబు ఒకరు. సెక్యూరిటీతో కలిసి బాబు వెంటే ప్రయాణం సాగించిన ముత్తవరపు సురేష్ బాబు ఏపీలోనే కాదు తెలంగాణలోనూ ఆయనకు మద్దతుగా జరిగిన అనేక కార్యక్రమాల్లో భాగస్వాములు అయ్యారు. సంధ్యా కన్వెన్షన్ లో బాబు సంఘీభావ సభలోనూ టీడీపీ నాయకుడు, సినీ నటుడు మురళీ మోహన్ ఇతర నాయకులతో కలిసి పాల్గొన్నారు. అలాగే గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని బాబుకు అండగా నిలిచారు. అటు బీఆర్ ఎస్ అభ్యర్థి ఆరేకపూడి గాంధీ సైతం బాబు అరెస్ట్ ను ఖండించడమే కాకుండా ఆయనకు మద్దతుగా ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ విషయాలన్నీ తెలుగు తమ్ముళ్లకు తెలియనివి కావు. దీన్నిబట్టి అర్థమవుతుంది గాంధీ కుటుంబం చంద్రబాబు నాయుడికి ఎంతందగ్గరో, బాబు పట్ల గాంధీ కుటుంబం ఎప్పటికి కృతజ్ఞ్యతా భావంతో ఉంటుందన్నది ఎవరూ కాదనలేని వాస్తవం. ఇదంతా ఓట్ల కోసం కాంగ్రెస్ షో చేస్తుందన్న విషయం కాస్త ఆలస్యంగానైనా గ్రహించిన తెలుగు తమ్ముళ్లలో అంతర్మథనం ప్రారంభమైనట్లు తెలుస్తుంది. ఎవరి మీద కోపమో మరెవరి మీదో చూపించడం సరికాదని తెలుగు తమ్ముళ్లు పునరాలోచనలో పడినట్లు ఆపార్టీ శ్రేణులు చెబుతున్నాయి.



# పోలింగ్ కేంద్రాల పరిశీలన

**షాద్ నగర్,విశాలభారతి:** కేశంపేట మండలంలోని 43 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల ఇంచార్జి ఏసీపీ చంద్రకుమార్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు, ఎలాంటి భయం లేకుండా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిబంధనల మేరకు విద్యుత్, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, దివ్యాంగులకు ర్యాంపులు వంటి వసతులు ఉన్నాయా లేదా అనే విషయాలపై ఆరా తీశారు.ఎన్నికలను ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. తొమ్మిదిరేకులలో ఓటర్లకు అవగాహన కల్పించారు. ఆయనతో పాటు స్థానిక ఎస్ఐ వరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.







# ఈసి వీడియో గ్రాపర్ లపై దాడికి దిగిన కాంగ్రెస్ కార్యకర్తలు

**కుత్బుల్లాపూర్ ,విశాలభారతి:** కుత్బుల్లాపూర్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనుచరులు రెచ్చిపోతున్నారు.. నియోజకవర్గంలో వేణుగోపాల స్వామి గుడివద్ద జరిగిన కాంగ్రెస్ సభ రసాభాసగా మారింది. ఎలక్షన్ కమీషన్ సర్వైలైన్ వీడియో టీం కాంగ్రెస్ సభ ఎక్స్పెండెచర్ ను కవర్ చేస్తున్న సమయంలో ఈసి వీడియో గ్రాపర్ లపై దాడికి దిగారు కాంగ్రెస్ నాయకులు..వీడియో కెమెరా తోపాటు,చీఫ్ లు, మొబైల్స్ ఫోన్ లు లాక్కోని దౌర్జన్యానికి దిగిన కాంగ్రెస్ కార్యకర్తలపై పోలీసులకు పిర్యాదు చేశారు ఈసి సర్వైలైన్ టీం హెడ్ రమేష్,నాగరాజ్ ..ఈసీ టీం ఇచ్చిన పిర్యాదు మేరకు ఇద్దరు నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు.వారిపై ఐపీసీ 384,353,188 సెక్షన్ ల క్రింద కేసు నమోదు చేసి ఈసీ సర్వైలైన్ కెమెరాతో పాటు చిప్ లను తిరిగిచ్చినట్టు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సిఐ పవన్ కుమార్ మీడియాకు తెలిపారు.




# గాంధీని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దారు వెంకట్ రావు**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ లో సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడా లేవని హైదర్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దారు వెంకట్ రావు అన్నారు. ప్రభుత్వ విప్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అరికపూడి గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.గడిచిన తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో రూ.9 వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పనులు పూర్తి చేశారని తెలిపారు.ఇంకా కొన్ని ప్రాంతాల్లో పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.మరింతగా అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో గాంధీని భారీ మెజారిటీ తో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఆయన ఓటర్లను కోరారు. మరో సారి బిఆర్ఎస్ అభ్యర్ధి గా గాంధీకి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కేటీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీకి మద్దతును తెలియజేస్తూ ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించి పట్టం కట్టాలని కోరారు. ఎక్కడ కూడా అవకతవకలకు పాల్పడకుండా ఎల్ల వేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుండే నాయకుడు అరికెపూడి గాంధీ అన్నారు.ఆయనను మరో మారు ఎమ్మెల్యేగా గెలుపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ముచ్చటగా మూడోసారి గాంధీని లక్ష పైచిలుకు మెజారిటీతో గెలిపించుకోని ముఖ్యమంత్రి కెసిఆర్ కు కానుకగా ఇద్దామని నాయకులు,కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.



**హైదర్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దారు వెంకటరావు.**



# బాబుకి రెగ్యులర్ బెయిల్ మంజూరు

- హర్షం వ్యక్తం చేసిన ఎన్టీఆర్, నారా అభిమానులు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**
టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోట్లాది రూపాయల స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సోమవారం రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది.ఈ మేరకు ఎన్టీఆర్, నారా చంద్రబాబు అభిమానులు మియాపూర్ డివిజన్ ప్రశాంత్ నగర్ వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మొవ్వా సత్యనారాయణ, మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టినా... న్యాయస్థానంలో న్యాయం జరిగిందని,చివరకు నిజమే గెలిచిందని తెలిపారు.ఎవరెన్ని కుట్రలు పన్నినా చంద్రబాబు నాయుడు తన ఆత్మ స్థైర్యాన్ని కల్పోకుండ ధైర్యంగా ఎదుర్కొనీ, చివరి వరకు పోరాడి గెలిచిన ధీశాలి అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కమ్మ సంఘం సభ్యులు, మహిళలు,నందమూరి,నారా అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సుధీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం



- ఆయా డివిజన్లలో కాలనీ వాసుల ప్రతిజ్ఞ
- మరోసారి ఆశీర్వదించాలని సుధీర్‌రెడ్డి విజ్ఞప్తి

**ఎల్బీనగర్, విశాల భారతి:** ఎల్బీనగర్ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని నియోజకవర్గంలోని ఆయా డివిజన్లలోని కాలనీల వాసులు ప్రతిజ్ఞ చేశారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పలు డివిజన్లలో పర్యటించారు. ముందుగా.. హయత్ నగర్ డివిజన్ లోని సుభద్ర నగర్ కాలనీవాసుల సమావేశానికి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేశారు. సుధీర్‌రెడ్డి హయాంలోనే నియోజకవర్గంలో ఎక్కువ అభివృద్ధి జరిగిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సుధీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం దిల్‌సుఖ్ నగర్, ఎల్బీనగర్ పద్మశాలి సంఘాల సమావేశానికి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవ వల్లే ఎల్బీనగర్ ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. అందులో భాగంగా చేనేత కార్మిక సహకార సంఘాల వారికి కూడా ఎన్నో రకాల అభివృద్ధి ఫలాలు సుధీర్ రెడ్డి అందించారన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ప్రభుత్వం మళ్లీ రావాలంటూ సుధీర్ రెడ్డి అఖండ విజయం సాధించాలని, పద్మశాలీ కుటుంబ సభ్యులందరూ ఏగ్రీవ తీర్మానం చేశారు. వచ్చే ఎన్నికల్లో వారిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో చిప్ప ప్రభాకర్, బురుగు తులసీదాస్, రాపోల్ సుధాకర్, ఉమా శ్రీనివాస్, రమాదేవి, సుధాకర్, చెరుకు స్వామి, రుద్ర యాదగిరి, రుషి, కస్తూరి శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని లెక్చరర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వన భోజన మహోత్సవ కార్యక్రమం ఆటోనగర్ డీర్ పార్క్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుధీర్‌రెడ్డి హాజరయ్యారు.





# అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి..!

- అవతల పార్టీల మాటలు విని ఆగం కావద్దు
- కారు గుర్తుకే ఓటేద్దాం అభివృద్ధి కి పట్టం కడుదాం
- ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి గాంధీకి అడుగడుగునా అపూర్వ స్వాగతం
- మంగళ హారతుల పట్టి స్వాగతం పలికిన మహిళలు -అడుగడుగునా జన నీరాజనం పూల వర్షం
- ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటాం
- హైదర్ నగర్ లో గాంధీ ప్రచారంలో దండులా బిఆర్ఎస్ శ్రేణులు



**శేరిలింగంపల్లి,విశాలభారతి:**
శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకాపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు, కార్యకర్తలు,ముక్తకంఠంతో మద్దతు తెలుపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే హ్యాట్రిక్ విజయం ఖాయమని, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ విప్,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరేకాపూడి గాంధీ ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. డివిజన్ పరిధిలోని రిక్షా పుల్లర్స్ కాలనీ, రామకృష్ణ నగర్,వెంకటేశ్వర నగర్,వెంకటేశ్వర నగర్ వికర్ సెక్షన్,ఆల్విన్ కాలనీ ఫేస్ 1, మాధవరం నగర్ ఏ,బి బ్లాక్ కమలా ప్రసన్న నగర్, కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, అభ్యర్థి గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, కేటీఆర్, సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో రూ.9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లిని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నమని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిదిన్నరేళ్లలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నామన్నారు. ప్రజలనుంచి స్వచ్ఛందంగా వస్తున్న స్పందనను చూసి అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని,ఈ విజయాన్ని కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు.

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తోడ్పడే విధంగా సీఎం కెసిఆర్ మ్యానిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు.సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగాఉందని, రాబోయే ఎన్నికల్లో విజయం తథ్యమని సుస్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, ప్రతిపక్షాల ఊహ కందని విధంగా మెజారిటీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. కేసీఆర్ పేదలు, రైతులు, మహిళల పక్షపాతి అని,ఈ మ్యానిఫెస్టో ప్రజలకు మరింతగా చేరువయ్యేలా ఉందని,సంక్షేమం,అభివృద్ధి సమాన ప్రాధాన్యత ఇవ్వడం జరిగినదన్నారు.కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని, అందరికి సన్న బియ్యం,అసరా పెన్షన్ల పెంపు,దివ్యాంగుల పెన్షన్ పెంపు,రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం మహిళలకు పెద్ద ఉపశమన్నారు.ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి 15 లక్షల పెంపు చేయడం గొప్ప విషయం అని,లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,అర్హులైన పేద మహిళలదరికి ప్రతి నెల రూ.3 వేలు జీవన భృతిని అందించడం గొప్ప విషయమన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమం,అభివృద్ధికి ఏం చేయబోతున్నామని పూర్తి ప్రణాళికను వివరించారు. కేసీఆర్ బీమా పేరుతో కొత్త స్కీమ్ అమలు చేసి ప్రజలందరికీ రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ బీమా,తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం,ఆసరా పింఛన్ కు దశల వారీగా నెలకు రూ.5 వేలకు పెంపు వంటి పలు కీలక హామీలు ప్రకటించిన సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేసారు.దళిత బంధు, రైతు బంధు కొనసాగించడం, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం,మైనార్టీలకు జూ.కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మౌలిక వసతుల కల్పనకై కెసిఆర్ గొప్ప ఆలోచనల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ రంగంలో అతి పెద్ద భవనాలు, అత్యధిక ప్రజానీకం నివాసిస్తున్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైన పరిస్థితుల్లో సీఎం కేసిఆర్ దూర దృష్టితో మంత్రి కేటీఆర్ ప్రణాళికలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ ద్వారా సాఫీగా ప్రయాణాలు సాగె విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ లో భాగంగా తొలి ఫలితం అయిన అయ్యప్ప సొసైటీ అండర్ పాస్ ప్రారంభించడం జరిగినదని తెలిపారు.ఎస్ఆర్డిపి లో భాగంగా 10 పనులకు గాను 9 పనులు పూర్తి అయ్యాయని, మరొకటి పురోగతిలో ఉందని వెల్లడించారు.ప్రత్యామ్నాయ రోడ్లు,ఫ్లై ఓవర్లు,అండర్ బ్రిడ్జిలు కొత్త ప్రతిపాదనలతో బ్రహ్మాండంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోకూడా అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని,ఎక్కడ పనులు ఆపకుండా ఎన్నో స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అధికారులను సమన్వయ పర్చుకుంటూ ఇన్ని రోడ్లు అభివృద్ధి చేశామన్నారు.అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి,మాకు చాలా గౌరవంగా ఉందని చెప్పడానికి సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# అనుమతి లేని కెమికల్ కంపెనీలపై చర్యలు తీసుకోవాలి

- సుదర్శన్ నగర్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు
- జీడిమెట్లలో ఇష్టానుసారంగా శ్రీశ్రీ కెమికల్ కంపెనీ ఆగడాలు
- అనుమతులు లేకుండా అడ్డగోలుగా రసాయనాల నిల్వలు.
- చుట్టు పక్కల చిన్న చిన్న పరిశ్రమలను నిర్వీర్యం చేస్తూ అక్రమ దందాలు.

**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** కుత్బుల్లాపూర్ జీడిమెట్ల పారిశ్రామిక వాడ ఫేస్1 లో శ్రీశ్రీ కెమికల్ కంపెనీ అగడాలు రోజురోజుకు పెట్రేగిపోతున్నాయి. అడ్డగోలుగా కెమికల్ రాశాయనాలు నిల్వలు చేస్తూ అక్రమ దందాలకు పాల్పడుతున్నారని సుదర్శన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం విలేకరులతో తెలిపిన వివరాల ప్రకారం సుదర్శన్ నగర్ సభ్యులు మాట్లాడుతూ... జీడిమెట్ల పరిశ్రామిక పేస్1 లోనీ శ్రీశ్రీ కెమికల్ కంపెనీ అనుమతులు లేకుండా రాసాయనాల నిల్వలు చేస్తూ కంపెనీని అక్రమ మార్గంలో కొంసాగిస్తున్నారని అన్నారు. గత కొన్ని రోజుల క్రితం కంపెనీలో రసాయనాల నిల్వల వల్ల పెద్ద పేలుడు సంబవించి, రసాయనాలంతా రోడ్డుపై వరదను తలపించేలా పారాయని ఆ కెమికల్ పేలుడు దాటికి చుట్టుపక్కల 6 మంది కార్మికులతో పాటు, మంటలు ఆర్పే ముగ్గురు ఫైరింజన్ సిబ్బంది కూడా అస్వస్థతకు గురై, ఆ పేలుడు ప్రభావమే కెమికల్ కంపెనీకి అనుకోని ఉన్న ఇతరత్ర చిన్న చిన్న కంపెనీలకు ప్రమాదం వాటిల్లి నష్టం ఏర్పడిందని ఆ కంపెనీల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా అనుమతులు లేకుండా అక్రమ కెమికల్ రసాయనాల కంపెనీ ఎలా నడుపుతారని ప్రశ్నించగా, సంబంధిత కెమికల్ కంపెనీ వారు సుదర్శన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని, ఇదే విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయలేదని, పిసిబి అధికారులతో మాట్లాడాలని చెప్పినట్లు తెలిపారు. ఇకనైనా అక్రమ రసాయన నిల్వల కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకుని కంపెనీని మూసివేయాలని, చుట్టుపక్కల చిన్న చిన్న కంపెనీల కార్మికులకు రక్షణ కల్పించాలని వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నవీన్ రెడ్డి, ముఖేష్, అజార్, చక్రధర్, ఫహీమ్, రమేష్, సద్దం రాజు, శ్రీనివాస్, శివ, సచిన్, రంగనాయకులు, ఉత్తమ్ రెడ్డి,జయంత్ రెడ్డి, సర్దర్ సింగ్,అశ్విన్,పాటిల్ శివ కుమార్లు కోరారు.



# ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్న ఆదరించండి

**ముషీరాబాద్,విశాల భారతి:** నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతోనే ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇండిపెండెంట్గా బరిలోకి దిగానని లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రజలు ఓటర్లు ఆదరించి కెమెరా గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ మేరకు ముషీరాబాద్ నియోజకవర్గంలో తన అనుచరులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న పాలకులు పరిపాలించిన పేదల బతుకులు మారడం లేదన్నారు. పేద వర్గాల ప్రజల ఇబ్బందులు దగ్గర్నుండి చూసాను కాబట్టే వారికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఇండిపెండెంట్గా పోటీ చేస్తున్నానని తెలిపారు. భారీ మెజార్టీతో గెలిస్తే ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పోరాడతానని చెప్పారు.





# అవినీతి అవకాశవాద రాజకీయ అభ్యర్థులను ఓడించండి

- నీతి నిజాయితీ బహుజన వాదానికి పట్టం కట్టండి
- హైదర్ నగర్ లోఎంసీపీఐయూ నాయకులు షేక్ ఇక్రాన్ ఆధ్వర్యంలో పాదయాత్ర
- పాల్గొన్న ఎంసిపిఐ(యు) ఎమ్మెల్యే అభ్యర్థితుడుం అనిల్ కుమార్

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** అవినీతి అవకాశవాద రాజకీయ అభ్యర్థులను ఓడించి నీతి నిజాయితీ విలువలను గెలిపించాలని ఎంసిపిఐ(యు) ఎమ్మెల్యే అభ్యర్థి తుడుం అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రామ్ నరేష్ నగర్ లో ఎంసిపిఐ(యు) ఎమ్మెల్యే అభ్యర్థి తుడుం అనిల్ కుమార్ పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపి పార్టీల అభ్యర్థులు విలువలకు తిలోదకాలిచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి చేసింది ఏమీ లేదని అన్నారు. ఎంసిపిఐ యు పార్టీ మాత్రమేనని కష్టజీవులకు అండగా నిలబడి భూముల పంపిణీ,కాలనీ,బస్తీల ఏర్పాటు చేసిందని,విద్య,వైద్య సంస్థల ఏర్పాటు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేశారని గుర్తు చేశారు.కానీ నేటి ఎమ్మెల్యేలు కాంట్రాక్టుల పేర్లతో కోట్లు దండుకుంటున్నారని దోపిడీ చేసిన సొమ్ముతోనే ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, విలువల కోసం,సామాజిక న్యాయం కోసం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంసిపిఐ(యు) ఎమ్మెల్యే అభ్యర్థిగా బహుజన బిడ్డగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాళ్లు కుంభం సుకన్య, తాండ్ర కళావతి పల్లె మురళి, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు ఇస్లావత్ దశరథ్ నాయక్, యార్లగడ్డ రాంబాబు,డి రంగస్వామి,బి.విమల,డివిజన్ నాయకులు,డి.నరసింహ, గూడ లావణ్య, జి.శివాని,జి. లలిత, భూసాని రవి, బి అరుణ,జయలక్ష్మి,శ్రీలత ఖాదర్ వల్లి,ఇసాక్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట వేసింది కాంగ్రెస్

- ఎంపి ఇమ్రాన్ ప్రతాప్ గర్హి..
- రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.
- భాజపా,బిఆర్ఎస్ తోడు దొంగలే

**సికింద్రాబాద్,విశాలభారతి:** మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట ఇస్తుందని ఏఐ ఐసీసీ మైనార్టీ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఇమ్రాన్ ప్రతాప్ గర్హి అన్నారు. బౌద్ధ నగర్ డివిజన్ లోని కౌసర్ మజీద్ ప్రాంతంలో రాత్రి మైనార్టీ సోదరుల సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు అనివార్యం అన్నారు. భారాస ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందన్నారు. దేశం కోసం రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 4 వేల కిలోమీటర్లు భారత్ జోడో యాత్ర చేశారన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ గెలుపు రేపు దేశ రాజకీయాలను మలుపు తిప్పాలన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఆదం కుటుంబానికి మంచి పేరుందన్నారు. ఆదం సంతోష్ కుమార్ గెలుపుకు ప్రతి ఒక్క మైనార్టీ సోదరులు కృషి చేయాలన్నారు. బి ఆర్ ఎస్ బీజేపీ ఒక్కటే అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నిర్వీర్యం చేసినట్లు చెప్పారు. ఈ సభలో కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆదం ఉమాదేవి, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదం సృజన కుమార్, ముస్తక్ మాలిక్, మస్కాటి సాబ్, అబ్బు బాయ్, గులాం, గౌస్, షకీల్ ఖాన్, వహిద్, జమిలాబేగం,స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు మైనార్టీలు పాల్గొన్నారు.

# న్యూ శ్రీ చైతన్య కాలేజ్ స్టూడెంట్ సూసైడ్

- విషయం బయటకు చెప్పని కాలేజీ మేనేజ్‌మెంట్
- మేనేజ్‌మెంటే వేధింపులే కారణమంటున్న తోటి స్టూడెంట్లు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** రంగా రెడ్డి జిల్లా తుర్కయంజాల్ లోని న్యూ శ్రీ చైతన్య ప్రైవేట్ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్ పద్మం ఫ్లెమింగ్ క్రిష్ క్యాంపస్ హాస్టల్లోనే ఉరి వేసుకున్నాడు. స్టూడెంట్ వివరాలు, ఆత్మహత్య విషయం బయట పడకుండా కాలేజీ యాజమాన్యం మిగతా స్టూడెంట్లను తమ స్వస్థలాలకు పంపారు.ఈ సూసైడ్ కు కాలేజీ మేనేజ్ మెంట్ కారణమని స్టూడెంట్ యూనియన్ల నేతలు, తోటి స్టూడెంట్లు ఆరోపించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





# కుత్బుల్లాపూర్ లో ఎన్నికల జాతర

- **జగద్గిరిగుట్ట లో కబ్జాల జాతర**

**కుత్బుల్లాపూర్,విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో ని సర్వేనెంబర్ 348/1లో అక్రమ నిర్మాణాలు జోరు అందుకున్నాయి. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ముందు ఉన్నటువంటి అనాధాశ్రమం స్థలంలో కొంత వ్వమంది కబ్జా దారులు విక్రయించి అస్థలంలో రాత్రికి రాత్రే గదులు నిర్మాణం చేశారు. అక్రమ నిర్మాణాలు పలుమార్లు కూల్చివేసిన మళ్లీమళ్లీ నిర్మాణలు చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి అట్టి నిర్మాణలను తొలగించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని స్థానికులు కోరుకుంటున్నారు.





# ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**కుత్బుల్లాపూర్ విశాలభారతి:** ప్రగతి నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బోరంపేట్ గ్రామంలోని బంగారు మైసమ్మ ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా వనభోజనాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సంగం యొక్క అభివృద్ధికి అందరు కృషి చేయాలని, అదేవిధంగా వాసవి మాత జన్మదినం సందర్భంగా నిర్వహించే ర్యాలీలో అందరూ పాల్గొనాలని, ఆదాయము మరియు ఖర్చులను పత్రిక పొందుపరుస్తూ అందజేశారు. గతంలో సంఘం ద్వారా చేసిన టువంటి స్వచ్ఛంద కార్యక్రమాలను తెలియజేశారు. భవిష్యత్తులో సంఘము సభ్యులు ఇలా ఆనందంగా వనభోజనాల కార్యక్రమం నిర్వహించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షులు చెన్నకేశవులు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు నంగునూరు కృష్ణమూర్తి మాట్లాడుతూ మూడోసారి ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకున్నందుకు సంఘ కార్యవర్గానికి మరియు ఆర్యవైశ్య బంధుమిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. పాత కమిటీని యధావిధిగా కొనసాగిస్తూ నూతనంగా న్యాయ సలహాదారునిగా రవీందర్ గుప్తాను నియమిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు విశ్వనాథ్ బాబు, పవన్ కుమార్, దీపిక క్యాటరింగ్ శ్రీనివాస్, జనార్ధన్ శ్రావణ్, రాజశ్రీ, రాజేందర్, రాము,నరష్, సంతోష్, జగదీశ్వర్, సాయిరాం, మహిళా సభ్యులు మరియు ఆర్యవైశ్య బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రచారంలో దూసుకుపోతున్న నీలం

- **ప్రధాన పార్టీలకు దీటుగా ప్రచారం**
- **బీఎస్పీ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం**
- **ఏనుగుకు పెరుగుతున్న బలం**

**పటాన్ చెరువిశాలభారతి**
పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపి పార్టీలకు దీటుగా బీఎస్పీ ప్రచారం కొనసాగుతోంది. నీలం మధు ముదిరాజ్ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. గ్రామ గ్రామాన మహిళలు ఆయనను ఎదుట హారతులతో స్వాగతిస్తున్నారు. యువకులు, ప్రజలు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఆడికి అడుగున ఘన స్వాగతం పలుకుతున్నారు. ప్రచారం సందర్భంగా నియోజకవర్గంలోని నలుమూలల్లో నీలిరంగు జెండాలు రెపరెపలాడుతున్నాయి. నీలం మధు గెలుపుకు ఆయన సతీమణి కవిత ప్రచారం చేస్తున్నారు. నీలం మధుకు అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారు. నీలమ్మదుకు మద్దతుగా బీఎస్పీలో వివిధ పార్టీల నుంచి జోరుగా చేరికలు సాగుతున్నాయి. దీంతో నియోజకవర్గంలో ఏనుగు పార్టీకి రోజురోజుకు బలం పెరుగుతోంది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన కిష్టారెడ్డిపేట మాజీ సర్పంచ్ దొంతి రాములు కుమారుడు దొంతి పెంటేష్, పలువురు కార్యకర్తలు నీలం మధుకు మద్దతుగా బీఎస్పిలో చేరారు. వారిని నీలం మధు నీలిరంగు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

**పాశమైలారం, క్యాసారంలో నీలం మధు ప్రచారం..**
పటాన్ చెరు మండలం పాషమైలారం, క్యాసారం గ్రామాల్లో బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఆ గ్రామాల్లో నీలం మధుకు మహిళలు, యువకులు, పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా ఆయన రోడ్ షోలు నిర్వహించి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. జరగబోయే ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటు వేసి తనకు గెలిపించాలని ఆయన కోరారు.

**మా ఆయనను దీవించండి..గెలిపించండి..**
**- నీలం మధు సతీమణి కవిత ప్రచారం**
బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ సతీమణి కవిత పటాన్‌చెరు పట్టణంలోని ఎంజీ రోడ్, ముదిరాజ్ బస్తి, కుమార్ బస్తి, గోనెమ్మ బస్తి, సాయిరాం కాలనీ, చైతన్య నగర్, గొల్ల బస్తి, ఓల్డ్ మార్కెట్, శాంతి నగర్, శ్రీరామ్ నాగర్ కాలనీలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కుటుంబ సభ్యునిగా భావించి తన భర్తకు ఆశీర్వదించి ఎన్నికల అవకాశం కల్పించాలని ఓటర్లను కోరారు. ప్రజా సమస్యలు తెలిసిన వ్యక్తి అని, ఆయన ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని సమస్యలకు పరిష్కారం చూపుతారని తెలిపారు.









# భారతీయ సంస్కృతి సంప్రదాయ సంరక్షణ కోసం కృషి చేయాలి

- **ప్రిన్సిపాల్ & హెడ్ ప్రో. డి.శ్రీరాములు**
- **ఘనంగా ట్రెడిషినల్ డే**

**సికింద్రాబాద్, విశాలభారతి:** విద్యార్థులు ఉన్నత విద్యాతో పాటుగా మన దేశ ,మన రాష్ట్ర సాంస్కృతి సంప్రదాయలను పెంపొందించలని ఓయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్, ఎంబిఏ విభాగం హెడ్ ప్రో.డి.శ్రీరాములు అన్నారు. మంగళవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎంబిఏ విభాగం సీనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన ట్రెడిషినల్ డే 2023 లో అయిన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు దేశ ,రాష్ట్ర మూలాలను ఎప్పటికీ విస్మరించకుండా వాటిని ముందు



తరాలకు అందజేయాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ట్రెడిషినల్ దుస్తుల తో సాంస్కృతిని చాటుకున్నారు. వివిధ క్రీడలు ,విద్యా పరమైన ,కల్చర్,రంగోళీ లాంటి పలు అంశలపై పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో కళశాల ఎంబిఏ 3 విభాగాలకు చెందిన విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. కార్యక్రమంలో డీన్ ప్రో.వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రో.జి.నరేష్ రెడ్డి,ప్రో.స్మిత సాంబ్రాణి,డా.సుధ,డా.సంపత్ కుమార్,డా.జహంగీర్,డా.విద్యా సాగర్, డా.సమున్నత అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బిడ్డగా మాటిస్తున్న.. మీకు అండగా ఉంటా



30 తారీఖున ఓటు వేసి గెలిపించండి.
మిమ్మల్ని కడుపులో పెట్టుకొని చూసుకునే భాధ్యత నాది..



**ఘట్కేసర్, విశాలభారతి:** మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొండాపూర్, బాలాజీ నగర్, అంబేద్కర్ నగర్,అంబేద్కర్ చౌరస్తా మరియు NFC లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ కి రాష్ట్ర సీనియర్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ తో కలిసి హాజరైన మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ నేను స్థానికుడిని నిరుపేద కుటుంబం నుండి వచ్చిన బిడ్డను కష్ట సుఖాలు అన్నీ తెలిసినవాడిని తప్పకుండా మీ కష్టాలు నా కష్టాలుగా భావించే వ్యక్తి ని తప్పకుండ మీకు అండగా ఉంటా.మీ బిడ్డగా మాటిస్తున్నా 30 తారీఖునా హస్తం గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించండి మిమ్మల్ని కడుపులో పెట్టుకొని చూసుకునే భాధ్యత నాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనారిటీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# మేడ్చల్ గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తాం

## లక్ష ఓట్ల మెజార్టీతో మంత్రి మల్లారెడ్డిని గెలిపిస్తాం



**బోడుప్పల్ ,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి నాయకత్వంలో మేడ్చల్ బి.ఆర్.యస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి కి మద్దతుగా బోడుప్పల్ 23వ డివిజన్ మల్లయ్య నగర్,అనుశ్రీనగర్ కాలనీలలో 23వ డివిజన్ ఇంచార్జి లు మిట్టపల్లి సురేందర్ రెడ్డి,తాల్క శత్రజ్ఞ ల ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా తాల్క శత్రజ్ఞ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ గడపను చూసిన కెసిఆర్ సంక్షేమ ఫలాలు చేరుకున్నాయని, దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా కొనసాగుతున్నాయని,అభివృద్ధిలో తెలంగాణ వ్యాప్తంగా గుర్తింపు పొందిందని,అదేవిధంగా నిరంతరం ప్రజలకు సేవ చేసే ప్రజా శ్రామికుడు చామకూర మల్లారెడ్డి నాయకత్వంలో మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని, ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి రెండవ సారి మల్లారెడ్డి ఎమ్మెల్యే చేయాలని మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు,ఉపేందర్ గౌడ్,నామాల రవి,మహ్మద్ అలీ,రవీంద్రాచారి,తాల్క విక్రమ్ ,ప్రవీణ్ రెడ్డి,వెంకటేష్ యాదవ్,గణేష్, మహేష్,సత్యనారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి,రాములు,పోత రాజు, సుంకరి రాజ్ కుమార్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్, పెట్రోల్ ధరలు తగ్గించి ఓట్లడగాలె

- మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- ప్రచారంలో దూసుకెళ్తున్న గులాబీ పార్టీ



**మహేశ్వరం, విశాల భారతి:** బీజేపీ నాయకులు పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను తగ్గించిన తర్వాత మహేశ్వరంలో ఓట్లు అడగాలని మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి హితవు పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలం డబ్బీల్‌గూడ, మన్సాన్ పల్లి తదితర గ్రామాల్లో పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆనాడు నియోజకవర్గానికి వచ్చినప్పుడు.. తనను అక్కున చేర్చుకున్న మహేశ్వరం ప్రజలను ప్రాణం పోయే వరకు మరిచిపోనని తెలిపారు. మరోసారి ఈ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదిస్తే.. మీకు సేవ చేసుకుంటానని చెప్పారు. రూ. 40 కోట్లు విలువ జేసే స్థలాన్ని పేదలకు కేటాయించామని సబితమ్మ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కేసీఆర్‌పాలనలో తెలంగాణ భద్రంగా ఉంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.



# బీఆర్ఎస్ పార్టీకి ఝులక్..

## కారు దిగి ఏనుగు ఎక్కిన కౌన్సిలర్ సదువు మల్లేష్

**పటాన్ చెరువిశాలభారతి :** ఎన్నికల వేళ అమీన్ పూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి కౌన్సిలర్ సదువు మల్లేష్ ఝులక్ ఇచ్చారు. పటాన్ చెరు బీఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ సమక్షంలో ఆయన బిఎస్పీలో చేరారు. కౌన్సిలర్ సదువు మల్లేష్ తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తిరుపతి, ఆంజనేయులు, మరో కొందరు నాయకులు బీఎస్పి పార్టీ కండువాలు కప్పుకున్నారు. షరీఫ్, వడ్ల రాజు, మహేష్, అబ్దుల్ అజీజ్, బీరేందర్, సాయిలు, ప్రభంజన్, కె. ప్రవీణ్, అబ్దుల్ వహీద్, అబ్దుల్ గఫ్ఫార్, ముహమ్మద్ ఖలీల్, తిరుపతి, ఋషిదేవ్ బీఎస్పీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిని కండువాలు వేసి నీలం మధు ముదిరాజ్ ఆహ్వానించారు.



# రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బిజెపి ప్రజలకు చేసిందేమి లేదు

**- కోట నీలిమ**

విశాలభారతి, సనత్ నగర్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలకు ఏం చేశారని సనత్ నగర్ కాంగ్రెస్ అభ్యర్థి కోట నీలిమ ప్రశ్నించారు. బన్సీలాల్ పెట్ డివిజన్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి, ప్రతి ఒక్కరితో కరచాలనం చేస్తూ,వారి ప సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తనకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ నాపై నమ్మకాన్ని ఉంచి సనత్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టికెట్ ఇచ్చారని,ఐదు సంవత్సరాల పాటు మీ అందరికీ అందుబాటులో ఉంటా, కష్టసుకాల్లో పాల్పంచుకుంటానని హామీ ఇచ్చారు.నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని మీ అందరి నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు.మీరు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ ఫించన్, ఉద్యోగ అవకాశాలు, ప్రాజెక్ట్ లు సంక్షేమ పథకాలు ఉండేవని, రాష్ట్రంలో బీఆర్ఎస్ కేంద్రంలో బీజేపీ పార్టీలు పదేళ్ళ పాలనలో చేసిందేమి లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# సాయన్న బిడ్డకు అండగా ఉంటాం

**భారీ మెజారిటీతో గెలిపించండి**

**కంటోన్మెంట్ లో మంత్రి కేటీఆర్ రోడ్ షో**

**విశాలభారతి, కంటోన్మెంట్ :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని అన్నానగర్ చౌరస్తా గులాబీజెండాలతో రెపరెపలాడింది. మంత్రి కేటీఆర్ రోడ్ షోకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. సంక్షేమ పథకాల గులాబీజెండాకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి గులాబీ పార్టీకి జై కొట్టారు. ఎటు చూసినా జన సందోహమే కనిపించింది. ఓవైపు వేలాదిమంది గులాబీ సైనికులు మరోవైపు జన ప్రభంజనం పోటెత్తడంతో... జై కేసీఆర్ జై బిఆర్ఎస్ నినాదాలతో అన్నానగర్ చౌరస్తా హోరెత్తింది. కంటోన్మెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితకు అశేషంగా తరలివచ్చిన జనం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సాయన్న బిడ్డకు అండగా ఉంటామని... ఆమెను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. కంటోన్మెంట్ గడ్డపై ఇతర పార్టీలకు స్థానం లేదని.... వన్ అండ్ ఓన్లీ బిఆర్ఎస్ అంటూ నినాదాలు చేశారు.

# ఓటమి భయంతోనే కేటీఆర్ నిరుద్యోగుల జపం

- **హాలీవుడ్ నటులను మించిన ఐటీ మంత్రి నటన**
- **నమ్మిన ఎల్బీనగర్ ప్రజలను నిండా ముంచిన సుధీర్‌రెడ్డి**
- **పాత మేనిఫెస్టోకే దిక్కు లేదు.. ఇంకా కొత్త స్కీములా?**
- **మున్సిపల్ ఎన్నికల్లో రిజల్టే ఎమ్మెల్యే ఎన్నికల్లో రిపీట్..**
- **బీజేపీ ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి**

**ఎల్బీనగర్, విశాల భారతి:** ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే తొమ్మిదేండ్లలో గుర్తుకు రాని నిరుద్యోగులు బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలకు ఇప్పుడు గుర్తుకొచ్చారని ఎల్‌బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి మండిపడ్డారు. మంగళవారం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో ఎమ్మెల్సీ ఏవీయన్ రెడ్డి, కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డితో కలిసి సామ రంగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు హాలీవుడ్ నటులను మించిన స్థాయిలో బీఆర్ఎస్ లీడర్లు విచిత్ర డ్రామాలాడతారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ యువతను నిర్వీర్యం చేసిందన్నారు. ఇనాళ్లూ గుర్తుకు రాని జాబ్ క్యాలెండర్ ఇప్పుడు గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తామని కేసీఆర్ పేర్కొనడం బీఆర్ఎస్ ప్రభుత్వం అవకతవకలకు పాల్పడిందనడానికి నిదర్శనమన్నారు. ఎన్నికల ముందు కేటీఆర్ డ్రామాలు తారాస్థాయికి చేరాయన్నారు. ఓటమి భయంతో యూట్యూబ్ ఛానళ్ల కోసం వంటలు చేయడానికి, విదార్థుల వద్దకు వెళ్లి ఫొటో షూట్‌లు చేయడానికి పరిగెడుతున్నారన్నారు. పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల జీవితాలను నట్టేటా ముంచిన కేటీఆర్ నంగనాచి మాటలను నిరుద్యోగులు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. 2018 ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలనే నెరవేర్చని కేసీఆర్ ప్రభుత్వం 2023 మేనిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఆచరణకు సాధ్యం కాని అంశాలను మేనిఫెస్టోలో పేర్కొన్న బీఆర్ఎస్ 18 ఏళ్లు నిండిన యువతులకు నెలకు మూడు వేలు ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. 'డబుల్' ఇండ్లు, దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి పథకాల సంగతి ఏమైందని ప్రజలు ఓట్ల కోసం వచ్చే బీఆర్ఎస్ లీడర్లను నిలదీయాలని పిలుపునిచ్చారు. గాడిదలకు గడ్డి వేసి ఆవులకు పాలు పిండితే పాలు రావనే సంగతి నియోజకవర్గ ప్రజలకు తెలియడంతోనే ఎల్బీనగర్‌ప్రజలు కేసీఆర్ అభ్యర్థులను గత ఎన్నికల్లో గెలిపించలేదని, ఇప్పుడు గెలిపించడానికి సిద్ధంగా లేరన్నారు. ఉద్యమాలకు చిరునామా అయిన ఎల్బీనగర్ లో కేసీఆర్ పార్టీ ఎప్పుడూ గెలవలేదన్నారు. 2018లో ఎల్‌బీనగర్ ప్రజలు కత్తి ఇవ్వని టీఆర్ఎస్ అభ్యర్థిని.. కత్తి ఇచ్చి యుద్ధంలో గెలిపిస్తే, గెలిచిన సుధీర్‌రెడ్డిని అంగట్లో సరుకు మాదిరిగా కొనుక్కుని, ఆ ఇద్దరినీ పక్కన పెట్టుకుని, ఇప్పుడు సుధీర్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలనే కేటీఆర్ మాటలను చూసి ఎల్‌బీనగర్ ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. తాము ఏం చేసినా, ఏం చెప్పినా ప్రజలు నమ్ముతారనే భ్రమలో ఉన్న కేటీర్‌కు, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, బీఎన్‌రెడ్డి నగర్‌కార్పొరేటర్‌లచ్చిరెడ్డి మాట్లాడారు. బీజేపీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రజాసంక్షేమానికి కట్టుబడి ఉన్న మర్రి రాజశేఖర్ రెడ్డి

**విశాలభారతి, మల్కాజిగిరి:** ప్రజా సంక్షేమం కోసం, సమస్యలను పరిష్కారం చేసేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా అని మల్కాజ్గిరి బి ఆర్ ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. మల్కాజిగిరి బొల్లారం లో ఎక్స్ సర్విస్ మెన్ లా ల అధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశం లో పాల్గొన్నారు. తాను అందరికీ అందుబాటు ఉంటా,సమస్యలను వెనువెంటనే పరిష్కరించెందుకు కృషి చేస్తాని స్పష్టం చేశారు. ఆల్వా ల్,వెంకటాపురం డివిజన్‌లో ఎన్నికల



ప్రచారంలో కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్‌తో కలిసి బీఆర్స్ మల్కాజిగిరి అసెంబ్లీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి కె. చంద్ర శేఖర్ రావు అనేక వినూత్న సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని, మరోవైపు రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన కీలకపాత్ర పోషిస్తున్నారని మర్రి రాజశేఖర్ చెప్పారు.అందుకే కార్యక్రమాలు కొనసాగించేందుకు ప్రజలు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల తేజస్వి రావు, జిడి వసంతరావు, బీపీ వెంకటేష్, కెవి రెడ్డి రవీందర్, కృష్ణ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ బిజెపికి భారీ షాక్

**బిఆర్ఎస్ లో చేరిన సీనియర్ నాయకుడు శంకర్**



**విశాలభారతి, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిజెపికి భారీ షాక్ తగిలింది. బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కేబి శంకర్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. గత కొద్ది రోజులుగా పార్టీకి దూరంగా ఉంటున్న ఆయన ఈ నిర్ణయం తీసుకోవడంతో పార్టీకి ఎనలేని నష్టం వాటిల్లని ఉందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. మొదటినుండి కంటోన్మెంట్లో బిజెపి పార్టీని బలోపేతం చేసి ప్రజలకు తీసుకువెళ్లిన ఆయనకు సరైన న్యాయం జరగడం లేదు, గుర్తింపు లేకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. కంటోన్మెంటులో బిజెపిలో స్వార్థ రాజకీయాలు నడుస్తున్నాయని, దళిత నాయకులకు కనీస గౌరవం లేదని ఈ సందర్భంగా నా ఆవేదన వ్యక్తం చేశారు.దివంగత ఎమ్మెల్యే సాయన్న వంటి మరొక నేత కంటోన్మెంట్ కు దొరకదని ఆయన సేవలను కొనియాడారు. శంకర్రావు తో పాటు పలువురు నాయకులు బీజేపీని పార్టీని వీడి స్వచ్ఛందంగా టిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు నాయకులు శంకర రావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# మహేశ్వరంలో కాంగ్రెస్ ప్రచార జోరు

- **'గడప గడప'కు ప్రచారం నిర్వహిస్తున్న కేఎల్ఆర్**
- **తెలంగాణ భవిష్యత్ మారాలంటే కాంగ్రెస్‌రావాలి**
- **నియోజకవర్గంలో అడుగడుగునా జన నీరాజనం**

**రంగారెడ్డి, విశాల భారతి:** మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ ప్రచారం ఊపందుకుంది. 'హస్తం' అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) గడప గడపకు ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో నియోజకవర్గంలోని ప్రజలు జన నీరాజనం పడుతున్నారు. ప్రచారంలో భాగంగా మంగళవారం కందుకూరు మండలం లోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీ లను, అదే విధంగా పేదలకు సంక్షేమాన్ని అందించేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అని అయన వివరించారు. కొత్త రేషన్ కార్డుల జారీ, కొత్తగా వృద్యాప్య పింఛన్ ల జారీ కూడా కాంగ్రెస్ తోనే సాధ్యం అని చెప్పారు. తెలంగాణ భవిష్యత్ మారాలంటే కాంగ్రెస్ ను గెలించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో బీజేపీ వైపే అందరి చూపు

- **శ్రీరాములుకు హైకోర్టు అడ్వకేట్ల జేఏసీ మద్దతు**
- **సరూర్‌నగర్‌డివిజన్‌లో 'అందెల' ప్రచారం**

**రంగారెడ్డి, విశాల భారతి:** మహేశ్వరం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ కు నియోజకవర్గంలో మద్దతు పెరుగుతోంది. మంగళవారం నియోజక వర్గంలోని సరూర్ నగర్ డివిజన్ లోని లక్ష్మీనగర్, ఎస్ బీఐ కాలనీ, విజయపురి కాలనీ, చావిడి కాలనీల్లో ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో మహిళలు ,యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్‌సిద్దూ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా నాయకులు ఆరుట్ల సురేష్, బాణాల ప్రవీణ్ సహా డివిజన్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం కందుకూరు మండలం లోని జైత్వారం, తిమ్మాపురం, దెబ్బడగూడ గ్రామాల నుంచి మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్, కన్వీనర్ ఏల్మేటి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు యాదవ్‌కాషాయం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ జేఏసీ మెంబర్లు అందెల శ్రీరాములును కలిసి మద్దతు తెలిపారు. బీసీ అభ్యర్థి సీఎం ప్రకటించటం వల్ల బీజేపీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర అడ్వకేట్స్ జేఏసీ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు అలాగే ఎస్సీ వర్గీకరణకు దేశ ప్రధాని నరేంద్రమోడీ గారు కమిటీ వేస్తామని హామీ ఇచ్చారని అందువల్ల ఎస్సీ, బీసీలందరూ శ్రీరాములు గారికి ఓటు వేసి భారీ మెజారిటీ ఇవ్వాలని అడ్వకేట్ల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, బీజేపీ, బీజేవైఎం, మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.